# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 278 పేజీలు - 6 గురువారం 29 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.






# సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

● ఏర్పాటుకు సంబంధించి భూమిపూజ ● డిసెంబర్ 9నాటికి విగ్రహావిష్కరణ

● పూజలో పాల్గొన్న సిఎం రేవంత్, మంత్రులు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 28 :** తెలంగాణ సచివాలయంలో డిసెంబర్ 9 నాటికి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే స్థలపరిశీలన చేసిన చోట విగ్రహం ఏర్పాటుకు పూనుకుంది. ఈ మేరకు బుధవారం భూమి పూజ నిర్వహించింది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పక్రియ చేపట్టారు. వేదమంత్రాలుగా సాక్షింగా 11 గంటలకు రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికారులు పలుమార్లు చర్చించి సచివాలయంలో పోర్టికోకు ఎదురుగా విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారు. మెయిన్ గేట్ నుంచి భవనం లోపలకు వెళ్ళే క్రమంలో అందరికీ కనిపించేలా దాన్ని రూపొందిస్తున్నారు. అక్కడే ఇవాళ భూమి పూజ జరిగింది. దీన్ని శరవేగంగా డిసెంబర్ 9 నాటికి పూర్తి చేయాలి ప్రభుత్వం సంకల్పించింది. 2009లో డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోమంత్రి చిదంబరం తెలంగాణ ఇస్తున్నట్టు ప్రకటించారు. అందుకే ఆ తేదీన విగ్రహావిష్కరణ చేయాలని నిర్ణయించారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ ఆర్టిస్టులు, తెలంగాణకు చెందిన కళాకారులు రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాలను పరిశీలించిన తర్వాత ఫైనల్ విగ్రహాన్ని ఖరారు చేయనున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే ఉంటుందంటున్నారు. విగ్రహం తెలంగాణ సంస్కృతి చాటి చెప్పేలా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ ప్రజల దయాగుణం, త్యాగనిరత, మహిళల రూపం అన్నీ కలిసేలా రూపొందించనున్నారు. దసరా వరకు మంచిరోజులు లేవని వేదపండితులు చెప్పడంతోనే ఇప్పుడు హడావుడిగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

వివరాలు 2లో




# ఉత్పత్తి రంగానికి కేంద్రం అధిక ప్రాధాన్యం

కొత్తగా 12 స్మార్ట్ పారిశ్రామిక నగరాల ఏర్పాటు

ఎపిలో ఓర్వకల్లు, తెలంగాణలో జహీరాబాద్‌లకు ఛాన్స్

కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అవ్విని వైష్ణవ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 28 :** ఉత్పత్తి రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. భారత్‌లో ఉత్పత్తి చేసేందుకు అనేక దేశాలు ముందుకొస్తున్నాయని, ఈ రంగంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని అన్నారు. కేంద్ర కేబినెట్ సమావేశం బుధవారం జరిగింది. ఇందులో తీసుకున్న నిర్ణయాలను మంత్రి వెల్లడించారు. తయారీ రంగానికి మరింత ఊతమిచ్చేలా దేశంలోనే కొత్తగా 12 స్మార్ట్ పారిశ్రామిక నగరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా 10లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని తెలిపారు. 'రూ.28,602 కోట్ల పెట్టుబడితో 10 రాష్ట్రాల్లో 12 కొత్త పారిశ్రామిక కారిడార్ల ను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని

వివరాలు 2లో

# భయంతో వణికి పోయాను : రాష్ట్రపతి సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు 28 :** కోల్‌కతా ట్రైనీ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆ భయంకర ఘటనా నన్ను తీవ్రంగా కలచి వేసిందని, కొన్ని క్షణాలు భయంతో వణికి పోయాను అన్నారు. ఇలాంటి ఘటనలు ఇక ముందు జరగకూడదని, మహిళల మీద జరిగే అఘాయిత్యాలపై దేశం మొత్తం మేల్కొని, ఇటవంటి దుర్మార్గాలను ఆపేందుకు ముందుకు రావాలన్నారు. కోల్‌కతా ఘటనపై విద్యార్థులు, సామాన్య ప్రజలు ఓవైపు అదోళనాలు చేస్తూ ఉన్నప్పటికీ.. మరోవైపు మహిళలపై లైంగిక దాడులు యథావిధిగా జరుగుతున్నాయని అన్నారు. మహిళలు ప్రతీ ఒక్క హక్కును పోరాడి సంపాదించుకుంటున్నారని, కొంతమంది సామాజిక కట్టుబాట్లకు, ఆచార పద్దతులకు భయపడి, మహిళల హక్కుల విషయంలో తమ తలలను నిప్పు కోడిలా దాచుకుంటున్నారని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా దీనిని ఆపాలని హితవు పలికారు.

# జన్‌ధన్ ఖాతాలకు పదేళ్లు

● ప్రజలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేశాం ● ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ ప్రకటన



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 28 :** దేశ ప్రజల సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన' పథకానికి పదేళ్లు పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సమ్మిళిత అభివృద్ధికి తోడ్పేందుకు రూపొందించిన ఎన్నో ఆర్థిక పథకాల్లో ఇదీ ఒకటి. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం విజయవంతం చేసిన లబ్దిదారులకు అభినందనలు తెలిపారు. 'సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి.. ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం అత్యంత ముఖ్యమైంది. ఇది దేశ ప్రజల గౌరవం, సాధికారత, దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి బాటలో

వివరాలు 2లో

# తెలంగాణకు అక్కరలేని విగ్రహాలను తొలగిస్తాం

## మరోమారు హెచ్చరించిన కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 28 :** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. సోనియాగాంధీని దెయ్యం, పిశాచి, బలి దేవత అని అన్న నువ్వా రాజీవ్ గాంధీ మీద ప్రేమ ఒలకబోసేది అని విమర్శించారు. దొడ్డిదారిన పీసీసీ ప్రెసిడెంట్ అయ్యి ఇవాళ రాజీవ్‌గాంధీ మీద నువ్వు ఒలకబోస్తున్న కపట ప్రేమ అసలు రంగు అందరికీ తెలుసని అన్నారు. నీ ఆలోచనల్లో కుసంస్కారం.. నీ మాటలు అష్ట వికారం అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి కోసం నిర్ణయించిన స్థలంలో కాంగ్రెస్ నాయకుల విగ్రహాలు ఏంటని అడిగితే కారుకూతలు కూస్తావా అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమం గుండెల్లో గునపాలు దించిన నీ చేతులతో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టినా అది అవమానమే అని విరుచుకుపడ్డారు. గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎట్లుంటదో అట్లుంటది అని ఎద్దేవా చేశారు. తెలంగాణకు అక్కరకు రాని వాళ్ల బొమ్మలను తొలగిస్తాం అని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని మళ్లీ చెబుతున్నాం.. రాసి పెట్టుకో అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లిని సమున్నతంగా ప్రతిష్టిస్తామని స్పష్టం చేశారు. కాగా, బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతున్నందుకే ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలపైనా కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తమ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

# త్వరలో "హైడ్రా"కు ప్రత్యేక చట్టం : రంగనాథ్




# ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ కార్యకర్తలు






# మేం ఎవరి సొమ్మూ తినడం లేదు.. ఒవైసీ సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 28 :** మధ్యప్రదేశ్ సీఎం మోహన్ సింగ్ వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం మోహన్ యాదవ్ చేసిన 'ఖానా ఖజానా' వ్యాఖ్యలపై, బీజేపీ పైనా ఒవైసీ మండిపడ్డారు.ఒవైసీ మాట్లాడుతూ.. "ఈ దేశం అందరికీ చెందుతుందని, సీఎం మా బిల్లులను చెల్లించడం లేదని, ఇప్పటికీ మా ఖర్చులను మేమే భరిస్తున్నామని, మేము

వివరాలు 2లో

## సెప్టెంబర్ 14తో ముగియనున్న ఆధార్ అప్‌డేట్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 28 :** ప్రతి పనికి ఆధార్ తప్పనిసరి కావడంతో తప్పులు లేకుండా ఆధార్ నమోదు చేసుకోవాల్సి వస్తోంది. ఆధార్ ఒక్కసారి తీసుకుంటే సరిపోదు.. ఆధార్ కార్డులో ఏవైనా తప్పులున్నా లేదా అడ్రస్ చేంజ్ చేసుకోవాలన్నా, ఫోన్ నంబర్ మార్చుకోవాలన్నా కుడా ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, ఇప్పటిదాకా కేంద్రం ఫ్రీగా ఆనర్‌లైన్లో ఆధార్ అప్డేట్ చేసుకునే సదుపాయం కల్పించింది. దీని గడువు త్వరలోనే ముగియనుంది. సెప్టెంబర్ 14 నాటికి ఫ్రీ ఆధార్ అప్డేట్ గడువు ముగియనుంది. ఈ లోగా ఆధార్ అప్డేట్ చేసుకోని వాళ్ళు వెంటనే అప్డేట్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

## నిండుకుండలా సాగర్ జలాశయం

**తొలి అక్షరం/నాగార్జున సాగర్,ఆగస్టు 28 :**నాగార్జునసాగర్ జలాశయానికి నీటిప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సాగర్‌కు వరద వస్తుండటంతో అధికారులు డ్యామ్ 16 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయానికి 1,78,983 క్యూసెక్కుల ఇన్‌ఎలో, ఔట్‌ఎలో ఉంది. నీటిమట్టం కూడా పూర్తిస్థాయిలో 312 అడుగులుగా ఉంది. సాగర్ ప్రస్తుత, పూర్తి నిల్వసామర్థ్యం 590 టీఎంసీలుగా ఉంది.

## రీజినల్ రింగ్ రోడ్డుపై సిఎం సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 28 :** జూబ్లీహిల్స్ నివాసంలో రీజినల్ రింగ్ రోడ్ (దక్షిణ భాగం) అలైన్‌మెంట్ పై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. త్వరగా భూసేకరణ చేయడంతో పాటు, సర్వీస్ రోడ్లనిర్మాణం తదితర అంశాలను సిఎం చర్చించారు. దీనిని ప్రతిష్టాత్మకంగా సిఎం భావిస్తున్నారు. త్వరగా భూసేకరణ ద్వారా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

## మూడు రోజులు పాస్పోర్టు సేవలు బంద్..

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 28 :** దేశవ్యాప్తంగా పాస్ పోర్టు సేవలు నిలిచిపోనున్నాయి. రేపు రాత్రి 8 గంటల నుంచి సెప్టెంబర్ 2 ఉదయం 6 గంటల వరకు పాస్పోర్టు సేవలు పనిచేయవని పాస్ పోర్టు సేవా సమితి తెలిపింది.సాఫ్ట్వేర్ మెయింటెనెన్స్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని, ఆయా తేదీల్లో ఉన్న అపాయింట్మెంట్లును ఇతర తేదీలకు సర్దుబాటు చేస్తామని వెల్లడించింది.

## మేం ఎవరి సొమ్మూ తినడం లేదు.. ఒవైసీ సంచలన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి సహాయాన్ని కోరడం లేదని తెలిపారు. దేశంలోని వనరులు, సంపద, ఆస్తి కొంత మంది వద్దే ఉంటున్నాయని.. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో సంపద అసమానతలు లేకుండా పంపిణీ జరగాలని, కానీ అది ఎందుకు జరగడం లేదని అన్నారు. దేశ సంపదలో 60 శాతం సంపద కేవలం 5 శాతం మంది వద్దే ఎందుకు ఉందని వ్యాఖ్యానించారు. తాను లేవనెత్తిన ప్రశ్నలకు మధ్యప్రదేశ్ సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఒవైసీ. దేశంలోని పేదలు పోషకాహార లోపంతో బాధపడుతున్నా.. బీజేపీ మాత్రం పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తల అవసరాలనుమాత్రమే తీరుస్తుందని విమర్శించారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డి విద్యాసంస్థలకు హైకోర్టులో ఊరట

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 28 :**విద్యాసంస్థల కూల్చివేత విషయంలో బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డికి కాస్త ఊరట లభించింది. ఈ పిటీషన్ పై విచారణను వాయిదా వేసిన కోర్టు..తదుపరి విచారణ జరిగే వరకు విద్యాసంస్థలను కూల్చవద్దని ఆదేశాలు ఇచ్చింది. జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చెరువులను కబ్జా చేసి విద్యాసంస్థలు నిర్మించారని ఫిర్యాదులు రావడంతో.. హైడ్రా నోటీసులు జారీ చేసింది. దీంతో పల్లా హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై బుధవారం విచారణ జరిపిన కోర్టు.. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. అంతేగాక ఎల్లుండి విచారణ ముగిసే వరకు అనురాగ్, నీలిమ విద్యాసంస్థలను కూల్చవద్దని హైడ్రాకు ఆదేశాలు జారీ చేశింది. అలాగే కొర్రెముల, నల్లచెరువు రికార్డులు సమర్పించాలని ప్రభుత్వానికి చెప్పింది.కాగా చెరువులు, కుంటలు పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ ఏర్పాటు చేసిన హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ పరిధిలో చెరువు భూమి కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు అందిన ఫిర్యాదులపై నోటీ సులు జారీ చేసి కూల్చివేతలు చేపడుతోంది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘట్‌కేసర్ మండలం వెంటాపూర్ పరిధిలోని నాదం చెరువు బఫర్ జోన్లో ఉన్న భూమిని ఆక్రమించి అనురాగ్, నీలిమా విద్యాసంస్థలు నిర్మాణా లు జరిపారని హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విద్యాస ంస్థలపై హైడ్రా నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డికి నోటీసులు అందా యి. దీనిపై తమ విద్యాసంస్థలు అన్ని అనుమతులతోనే నిర్మిం చామని, ఆక్రమణల పేరుతో అధికారుల్లో తమ ఆస్తుల్లో జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పల్లా హైకోర్టు మెట్లు ఎక్కారు.

# చారిత్రక వరంగల్ నగరం మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలి..

**• హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమావేశం : రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**




**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 28 :** వరంగల్ చారిత్రక వారసత్వ నగరం అని, కాకతీయులు పాలించిన సామ్రాజ్యంగా ఈ నగరానికి ఘనమైన చరిత్ర ఉన్నదని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాల అధికారులతో సమావేశం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాకు సంబంధించి విద్య, వైద్య ఆరోగ్య, ఎంజీఎం ఆసుపత్రి, మహిళ, శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్, వ్యవసాయ, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్, ఇతర శాఖలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లాలో చారిత్రక దేవాలయాలు, ప్రదేశాలు, పార్కులు, స్మార్ట్ సిటీ, జాతీయ రహదారులు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, విపత్తుల నిర్వహణ సమయంలో, ఇతరత్రా అంశాల కోసం వినియోగిస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రతిపాదిక కూరగాయల మార్కెట్, విపత్తుల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, బయో మైనింగ్ ప్లాంట్, కాళోజీ కళాక్షేత్రం, తదితర అంశాలతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, తదితర శాఖల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ.. చారిత్రక నగరమైన వరంగల్ లో అనేక చారిత్రక దేవాలయాలు ఉన్న ప్రాంతమని పేర్కొన్నారు. చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రంగంలోనూ జిల్లా ముందుండాలన్నారు. రైతుల ప్రయోజన నిమిత్తం పీఎం కుసుమ్ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినదని, ఈ పథకం ద్వారా సౌర విద్యుత్తు ను వినియోగించుకొనేలా అధికారులు రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి సాధిస్తుండడం పట్ల తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల అమలు తీరు బాగుందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి చెందడానికి ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఉండడం చాలా సంతోషకరమన్నారు. వరంగల్ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి లో ముందంజలో ఉండడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. నగరంలోని ఆస్పత్రులు ఎంతో పరిశుభ్రంగా ఉన్నాయనే విషయం తెలిసి చాలా సంతోషం కలిగిందన్నారు. చారిత్రక వరంగల్ నగరంలో పర్యటించడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సౌర విద్యుత్ విషయం ప్రస్తావన సమయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ, రైతులకు ఉచిత విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలుపగా గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. సమావేశం అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించారు. జాతీయ గీతాలాపన అనంతరం సమావేశం ముగిసింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మండలి వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, తీన్మార్ మల్లన్న, వరంగల్ నగర మేయర్ గుండు సుధా రాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమ కొండ వరంగల్ జిల్లాల వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


---

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఉండదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారన్నారు. సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనమని తెలంగామ రాష్ట్ర ఏర్పాటు నిరూపించిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. పదేళ్లు పరిపాలన చేసిన వారు తెలంగాణ తల్లిని తెరమరుగు చేశారని విమర్శించారు. నేనే తెలంగాణ.. తెలంగాణనే నేను అనే విధంగా గత పాలకులు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ప్రజాప్రభుత్వం అలాంటి విధానాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. సచివాలయం తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు గుండెకాయలాంటిదని అందుకే అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గత పాలకులు పదేళ్లు సచివాలయంలోకి ప్రజలకు ప్రవేశం కల్పించలేదని తెలిపారు. అదే కాకుండా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు వారికి మనసు రాలేదని ఆరోపించారు. ట్యాంక్ బండ్ నలువైపులా ఎంతో మంది ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం లోటుగా కనిపించిందని అభిప్రాయపడ్డారు. మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీన్ని వివాదం చేసేందుకే తెలంగాణ తల్లి విగ్రహంతో ముడి పెట్టారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉండి వాళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభిస్తామని ఇప్పటికే రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా విగ్రహం ఏర్పాటుకు ఇవాళ రేవంత్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఇవాళ శుభ దినమని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి తెలంగాణ తల్లి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. 2004 కరీంనగర్‌లో తమ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ మాట ఇచ్చారని.. రాష్ట్ర ఏర్పాటు జరిగిన తరువాత అనేక రకాలుగా వెనుక బడ్డారన్నారు. తెలంగాణ తల్లిని వెనక్కి నెట్టి వారే సర్వం అన్నట్లు గత పాలకులు వ్యవహరించారన్నారు. ముళ్ళ కంచె ఏర్పాటు చేసుకొని రాజ భోగం అనుభవించారన్నారు. అది ఒకప్పుడు ఘడీల భవనమని.. ఇప్పుడు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవనమని పేర్కొన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రి , మంత్రులు ఎవరూ అందుబాటులో లేరని.. అసలు సచివాలయంలోకి సామాన్యులకు ఎంట్రీయే లేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వేల కోట్లు ఖర్చు చేసి సచివాలయం నిర్మించిన వాళ్లకు కోటి రూపాయలు పెట్టి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేకపోయారని రేవంత్ విమర్శించారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదురుగా పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సచివాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో కొంతమంది తమ కోసం ఆపారన్నారు. తెలంగాణ తల్లి అంటే దర్పం, పోరాట పటిమకు స్ఫూర్తి అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ తల్లి దొరల కోటలో బందీ కావొద్దన్నారు.

## త్వరలో "హైడ్రా"కు ప్రత్యేక చట్టం : రంగనాథ్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 28 :**త్వరలో హైడ్రా పేరిట ప్రత్యేక చట్టం రూపొందించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. దీనికి సంబంధించిన విధివిధానాలు, నిబంధనలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. అమల్లోకి వచ్చాక త్వరలోనే హైడ్రా పేరిట స్వయంగా నోటీసులు ఇస్తామన్నారు. హైడ్రా పేరుతో పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని, వీటిలో ప్రజలు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఇప్పటివరకు తమ విచారణలో తేలిన అవినీతి అధికారులపై కేసులు నమోదు చేస్తామన్నారు. హైదరాబాద్‌లో చెరువులను ఆక్రమించిన వారి గుండెల్లో హైడ్రా దడ పుట్టిస్తోంది. హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీని రాష్ట్ర ప్రభుత్వం జులై 19న ఏర్పాటు చేసింది. హైదరాబాద్ పరిధిలోని చెరువుల సంరక్షణ, విపత్తుల నిర్వహణ, క్రీడా మైదానాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ వంటివి హైడ్రా బాధ్యతలు. చెరువుల FTLలో, బఫర్ జోన్ పరిధిలోని నిర్మాణాలను ప్రస్తుతం హైడ్రా కూల్చేస్తోంది.హైదరాబాద్ మహానగరంలో చెరువులు, కుంటల ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయానికి మధ్యాహ్నం తర్వాత పెద్ద సంఖ్యలో ఫిర్యాదు దారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు క్యూ కడుతున్నారు. దీంతో హైడ్రా కార్యాలయానికి రోజు రోజుకీ తాకిడి పెరుగుతోంది. మొదట్లో పదుల సంఖ్యలో వచ్చిన ఫిర్యాదులు.. హైడ్రా కఠిన చర్యలతో వందల్లోకి చేరాయి. వాటన్నింటినీ స్వీకరిస్తున్న కార్యాలయ సిబ్బంది అందులోని వివరాలను నమోదు చేసుకుంటూ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తున్నారు. మరోవైపు ఫిర్యాదుదారుల తాకిడి పెరగడంతో హైడ్రా కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు పెంచారు.

## ఉత్పత్తి రంగానికి కేంద్రం అధిక ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఓర్వకల్లు–కొప్పర్తి, తెలంగాణలోని జహీరాబాద్, రాజస్థాన్‌లోని జోధ్‌పుర్–పాలి, ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా, పంజాబ్‌లోని రాజ్‌పురా–పాటియాలా, మహారాష్ట్రలోని దిఘి, కేరళలోని పాలక్కడ్, యూపీలోని ఆగ్రా–ప్రయాగ్‌రాజ్, బిహార్‌లోని గయలో ఈ కారిడార్లను ఏర్పాటు చేయనున్నాం. ఈ ప్రణాళికలతో 10లక్షల మందికి నేరుగా ఉద్యోగాల కల్పన.. మరో 30లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది. ఈ కారిడార్లు దాదాపు రూ.1.52 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయి' అని వివరించారు. 'కడప జిల్లా కొప్పర్తి లో పారిశ్రామిక హబ్ కింద 2,596 ఎకరాలను అభివృద్ధి చేస్తాం. దీని కోసం రూ.2,137కోట్లను ఖర్చు చేయనున్నాం. ఈ హబ్‌తో 54వేల మందికి ఉపాధి లభిస్తుంది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు (క్షసలజీజీ)లో 2,621 ఎకరాల్లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేస్తాం. ఇందుకోసం రూ.2,786కోట్లు వెచ్చించనున్నాం. దీంతో 45వేల మందికి ఉపాధి అవకాశాలు అందుతాయి. వీటితో రాయలసీమకు లబ్ది చేకూరనుందని అన్నారు.

## జన్‌ధన్ ఖాతాలకు పదేళ్లు

(మొదటి పేజీ తరువాయి)


నడిపేందుకు ఎంతో ఉపయోగపడింది' అని ప్రత్యేక పోస్టులో ప్రధాని పేర్కొన్నారు. దేశంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడటం జన్‌ధన్ పథకం ప్రధాన లక్ష్యం. 'మీలో చాలా మంది ముఖ్యంగా యువత.. ఈ పథకం ఎందుకు అంత ముఖ్యమైందని ఆలోచిస్తారు..? ప్రస్తుత పరిస్థితుల్లో అన్నింటే ముఖ్యంగా ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండడం ఎంతో ముఖ్యం. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వరకు దాదాపు ఎన్నో సామాన్య కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేవు. దీని వల్ల సామాన్యుల సొత్తు చోరీ గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. ఆర్థిక భద్రత లేకపోవడంతో ప్రజల ఆశలు కలలుగా మిగిలేవని అన్నారు. జన్‌ధన్ యోజన ప్రారంభించినప్పుడు.. దాని చుట్టూ ఉండే సమస్యలు, సందేహాలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం సాధ్యమవుతుందా..? అనే ప్రశ్నలు ఎదురయ్యాయి. కానీ, ఈ ప్రయత్నం మంచి మార్పునకు దారి తీస్తుందని నమ్మాను. 53 కోట్ల మందికి పైగా ప్రజలు బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. ఇది ఊహించని పరిణామం. ప్రస్తుతం ఈ ఖాతాల్లో డిపాజిట్ల బ్యాలెన్సు రూ. 2. 3 లక్షల కోట్లు. వీటిలో 65 శాతానికి పైగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల వారు ఉండడం విశేషం. అంతేకాకుండా ఈ పథకం ద్వారా మహిళా సాధికారతను సాధించాం. దాదాపు 30 కోట్ల మందికి పైగా మహిళలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురాగలిగాం' అని ప్రధాని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ కార్యకర్తలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 28 :**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత శంషాబాద్ చేరుకున్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, బీర్ఎస్ కార్యకర్తలు కవితకు ఘనస్వాగతం పలికారు. పెద్ద ఎత్తున జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. **నిన్న ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లోనే..** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన ఎమ్మెల్సీ కవిత నిన్న తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో నిన్న ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఉన్న కవిత.. బుధవారం మధ్యాహ్నం 2.45 గం.కు ఢిల్లీ నుంచి హైదరాబాద్ బయలుదేరి సాయంత్రం 5 గం.కు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కవితతో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు, పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈరోజే ఆమె తన తండ్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నందినగర్ లోని ఆయన నివాసంలో భేటీ కానున్నట్లు సమాచారం.ఇక మంగళవారం రాత్రి ఎమ్మెల్యేలందరితో కవిత సమావేశం అయ్యారు. కష్టకాలంలో నిలిచినందుకు వారికి థ్యాంక్స్ చెప్పారు. ఎమ్మెల్యేలందరికి మిఠాయి తినిపించారు. కవిత రిలీజ్ తర్వాత జైలు బయట ఎమోషనల్ సీన్స్ చోటు చేసుకున్నాయి. బయటకు రాగానే బిగ్గరగా ఏడ్చేశారు. కవిత తన కొడుకు ఆదిత్యను పట్టుకుని కవిత భావోద్వేగానికి లోనయ్యారు. భర్త అనిల్ సోదరుడు కేటీఆర్‌ను కౌగిలించుకుని కవిత కన్నీళ్లు పెట్టుకున్నారు. కాగా మార్చి 15న లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.దాదాపు 5 నెలల పాటు జైలు జీవితాన్ని గడిపిన కవిత ఎట్టకేలకు నిన్న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో విడుదలయ్యారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ రెడ్యా నాయక్



**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు28:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాలులో వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులు రిషిక బెడ్స్ బాలసుబ్రమణ్యంలకు శుభాకాంక్షలు చెప్పి ఆశీర్వదిస్తున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ వారి వెంట పేపర్ శీను,ముఖేష్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నలుగురు వ్యక్తుల బైండోవర్



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు28:** మండలంలో శాంతి భద్రతల దృష్ట్యా నలుగురు వ్యక్తుల బైండోవర్ చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించి సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం రవాణా, గుడుంబా తయారు చేసే వ్యక్తులు అక్రమ ఇసుక రవాణా చేసే వ్యక్తులను, వాళ్లు చేసే చర్యలు పునరావృత్తం కాకుండా నలుగురిని తహశీల్దార్ ఎదుట బైండ్-ఓవర్ చేసినట్లు తెలిపారు. బైండ్-ఓవర్ ని ఎవరైనా అతిక్రమించినట్లైతే చట్ట ప్రకారం రూ.1లక్ష రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐ డోంట్ కేర్ మాకేంటి

**- ఇసుక రవాణాకు కట్టడి ఎక్కడ??**




**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు28:** ఇసుక రవాణా కు అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్న మాపని మేము చేస్తాం ఐ డోంట్ కేర్ అన్నట్లు ట్రాక్టర్ కు ఎలాంటి నెంబర్ లేదు.ఎక్కడి నుండి వస్తుందో తెలియదు.శ్రీరామగిరి స్టేజీ వద్ద టైర్ పంచర్ రై తొలి అక్షరం కెమెరాకు చిక్కిన దృశ్యం.అకేరు ఏరు నుండి రోజు పదుల సంఖ్యలో వయా శ్రీరామగిరి గ్రామం నుండి కేసముద్రం ఇతర ప్రాంతాలకు ఇసుక అక్రమ రవాణా నిత్యం జరుగుతూనే ఉంది.ఈ రావాణా సంబంధిత అధికారుల కనుసైగల్లోనే జరుగుతుందనే గ్రామస్తుల ఆరోపణ ఏది ఏమైనా ఈ రూట్ లో జరిగే అక్రమ ఇసుక రవాణా పై అధికారులు దృష్టి సారించావలసిన అవసరం ఎంతైనా ఉంది.

### బీరోలు గ్రామంలో వికలాంగుల కమిటీ ఏర్పాటు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు28:** తిరుమలాయ పాలెంలో బీరోలు గ్రామంలో వికలాంగుల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీలో ముఖ్య సభ్యులుగా అధ్యక్షురాలు ఉబ్బపల్లి సుజాత ఉపాధ్యక్షురాలు చింతరాల ఎల్లమ్మ కార్యదర్శి భయ్యా ఎల్లయ్య సహాయ కార్యదర్శి కమటం ఈశ్వరి కోశాధి కారిగా బూరుగు వెంకటరత్నం సలహాదారుగా షేక్ జమీల బే గం ఈ సమావేశాన్ని నైబర్ వుడ్ సెంటర్లో జరపటం జరిగింది.

## రోహిన్ వివాహానికి హాజరైన ఎమ్మెల్యే మామిడాల యశస్విరెడ్డి

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు28:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్ లో తొర్రూర్ పట్టణ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బత్తిని రోహిన్ గౌడ్ వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమాన్ల తిరుపతిరెడ్డి,తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,కాదండి అచ్చిరెడ్డి,తొర్రూర్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## గుండెపుడి గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు28:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండేపూడి గ్రామంలో గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో గుండేపూడి గ్రామం లో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకోవటం జరిగింది.ఈ వేడుకలో గ్రామంలో ని ప్రజలు పెద్దలు యువకులు అందరూ ఉత్సాహంగా అందరూ పాల్గొనడం జరిగింది.శ్రీ కృష్ణ అష్టమి వేడుకల్లో ముఖ్యమైదీ ఉట్టి కొట్టే కార్యక్రమం దీనిలో యాదవ యువకులు చాలా మంది ఉచ్చహంగా పాల్గొని ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం ఏర్పాటు బూరెలా మాకు ఎక్కే కార్యక్రమం దీంట్లో కూడా యాదవ యువకులు అందరూ చాలా సంతోషం తో ఉచ్చహంగా పాల్గొనడం జరిగింది ఎంతోమంది యువకులు ప్రయత్నించారు కానీ విఫలం అయ్యారు చివరిగా అందులో బూరెలా మాకు ను ఎక్కినవారు మారబోయిన గంగయ్య పెద్ద కొడుకు మారబోయిన నాగరాజు మరియు గంగయ్య చిన్న కొడుకు కాట్రాజ్ మారబోయిన వీరన్న ఎక్కడం జరిగింది అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఇలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు ఇలాంటి చాలా ఆచారాలు కనుమరుగైపోతున్న ఈ రోజుల్లో మన గ్రామంలో ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యాదవ సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు.యాదవ సంఘం సభ్యులు,యువకులు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## టీచర్స్ డే రోజు ప్రైవేట్ టీచర్స్‌కు అవార్డు ఇవ్వాలి

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు28:** ప్రైవేట్ టీచర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు డిమాండ్.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉపాధ్యాయ అవార్డులను ప్రైవేట్ ఉపాధ్యాయులకు కూడ ఇవ్వాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు. ఈరోజు జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి ని కలిసి టిపిటిఎఫ్ జిల్లా కమిటీ నుంచి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్ లో పనిచేసే ప్రైవేట్ టీచర్స్ కూడా ప్రభుత్వం ఇచ్చే అవార్డుల ను ఇవ్వాలని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులతో సరితూగే విధంగా విద్యను ప్రైవేట్ టీచర్స్ అందిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. టీచర్స్ డే సందర్భంగా ప్రతి ప్రైవేట్ స్కూల్స్ లో పనిచేసే ప్రైవేటు టీచర్స్ కు యాజమాన్యాలు పీఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడంతోపాటు, ప్రభుత్వం సెలవు దినాల్లో టీచర్స్ కూడా సెలవు ఇవ్వాలని ,ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఈ సందర్భంగా యాజమాన్యాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గద్దల నాగరాజు,భాస్కర్ రావు డేవిడ్ రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చెరువుకొమ్ము తండ గ్రామపంచాయతీ పరిధిలో వద్ద బీఆర్ఎస్ పార్టీ సంబరాలు

**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు28:** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం బెయిల్ పై విడుదల కావడం పట్ల బీఆర్ఎస్ మండల నాయకులు బోడ బద్ధు నాయక్ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితను పార్లమెంటు ఎన్నికల ముందు కుట్రపూరితంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేకే కాంగ్రెస్ బిజెపి కుమ్మక్కై ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు బనాయించి ఐదు నెలలు జైల్లో ఉంచారన్నారు. బిజెపి కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే కవిత మీద చేసిన ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ఆంధ్ర పాలకుల మెడలు వంచి తెలంగాణను సాధించిన కేసీఆర్ ను మానసికంగా ఇబ్బంది పెట్టడానికే కవితను అరెస్టు చేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీని బిజెపిలో/ కాంగ్రెస్ లో విలీనం చేస్తారంటూ చేస్తున్న చవకబారు ప్రకటనలు మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూక్య కిమ నాయక్.బోడ ధంజ. భూక్య స్వామి.బోడ రవి నాయక్.శంకర్. గుగులోత్ వీరన్న.నర్సు.భూక్య లచ్చిరాం. వాంకుడోతు బాలు.అజ్మీర మోహన్. దేవా.వీరస్వామి. శివ.భీము.నరసింహ. బోడ సాగర్ నాయక్.బోడ మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పత్తి పంటపై అవగాహన కార్యక్రమంలో సిపిఎఫ్ అగ్రో నామిస్ట్ కుమార్

**- లింగాకర్షణ బుట్టలు పెట్టుకుని గులాబీ రంగు పురుగులను నివారించుకోవాలి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు28:** మండల కేంద్రంలోని తోపనగడ్డ సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్ సంస్థ వారు బెటర్ కాటన్ ప్రాజెక్ట్ లో భాగంగా వరంగల్ జిల్లా చేన్నారావు పేట మండలంలోని తోపనగడ్డ తండలో పి యు మేనేజర్ అరవింద్ రావు ఆధ్వర్యంలో ఎల్ జి శిక్షణ కార్య క్రమంనిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా ఆగ్రోనామిస్ట్ కుమా ర్ మరియు జాటోత్ స్వరూప, రమేష్ శృతి, సంతోష్ మాట్లాడు తూ.. ప్రత్తిలో రసాయన మందులు తగ్గిస్తూ సమీకృత పద్ధతుల ద్వారా పురుగులను నిర్మూలించాలని చెప్పారు.అదే విధంగా ప్రత్తిలో విత్తనం పెట్టిన నాటి నుండి ప్రత్తి తీసేవరకు తీసుకోవాల్సిన మెలకువల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు బాలు, చక్రు, వీరస్వామి భానోత్ వీరేందర్ రమేష్ చిన్న,రవి,స్వామి,భాస్కర్,అనిల్, నాయక్,సుగుణ,శారద,స్వప్న కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## బయాలజీ స్కూల్ అసిస్టెంట్ పెసర ప్రభాకర్ రెడ్డికి ఘన సన్మానం




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు28:** తిరుమలాయపాలెం మండలంలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవ్వడం పట్ల మండలంలోని ప్రజా ప్రతి నిధులు, నాయకులు, తిరుమలాయపాలెం మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్ పాటశాలకు వెళ్లి ఆయనను శాలువాతో కప్పి శన్మానంచేసి,స్వీట్లు తినిపించి అభినందించారు. సమాజానికి,పాఠశాల విద్యార్థులకు ప్రభాకర్ రెడ్డి అందిస్తున్న సేవలను కొనియాడారు.మా మండల కేంద్రం లో ఉత్తమ ఉపాధ్యాయుడు గా ఎంపికవ్వడం మాకు సంతోషం గా ఉందని,మండలంలోని మిగిలిన ఉపాధ్యాయులకు కూడ ప్రేరణగా నిలిచినారు.ఈ కార్యక్రమం లో మాజీ ఏంపిటీకి గుగ్గిళ్ల అంబేద్కర్, బిఆర్ఎస్ మండల నాయకులు గుగ్గిళ్ల అశోక్, పోలెపొంగు వెంకటేశ్వర్లు, ఏంఆర్పిఎస్ నాయకులు పోలేపొంగు రాంగోపాల్,కొమ్ము పూలే తదితరులు పాల్గొన్నారు.

## రైతు రాజుగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**- మాజీ జెడ్పీ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు మెరుగు సత్యనారాయణ**




**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు28:** ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజుగా చూడాలనే గొప్ప లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే రైతు రుణమాఫీ పథకమని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్,కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు మెరుగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని ముంగిమడుగు గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం ఒకే సారి రూ.2లక్షల రూపాయల రుణమాఫీ చేయడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్నం పెట్టే అన్నదాతలను రుణ విముక్తులను చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రిమండలికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ దేశంలో రైతుల సంక్షేమం కోసం పని చేసే ఏకైక పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. రుణమాఫీ కానీ రైతులు, రేషన్ కార్డు లేని రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేసేలా మంత్రిమండలి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రుణమాఫీ కానీ రైతులకోసం ప్రత్యేక సర్వే

**- రేషన్ కార్డులేనివారి కోసం గ్రామాల వారిగా సర్వే**

**- మండల వ్యవసాయాధికారి యాష్మీన్**



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు28:** రుణమాఫీ కానీ రైతులకోసం ప్రత్యేక సర్వేని గ్రామాలవారిగా చేపట్టడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారిణి యాష్మిన్ వెల్లడించారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రూపాయల ఋణమాఫీ కాని రైతులు నేటి నుండి గ్రామాల వారిగా రైతులు తగిన వివరాలతో సంబంధిత అధికారులకు అందజేయాలని కోరారు.మండల పరిధిలోని గ్రామాల వారీగా గురువారం 29న బ్రాహ్మణకొత్తపల్లి ఉదయం 9 నుండి 5 గంటల వరకు,శుక్రవారం 30 న నెల్లికుదురు ఉదయం 9నుండి 5 గంటల వరకు,31న శని వారం రత్తిరాంతండా9 గంటల నుండి 1 గంట వరకు,రామన్నగూడెం31 న2 గంటల నుండి 5 గంటల వరకు,సోమవారం 2 న బొడ్లాడ 9 నుండి 11 గంటల వరకు, రావిరాల 12 గంటల నుండి 2 గంటల వరకు, జామతండా 4 గంటల నుండి 5 గంటల వరకు,మంగళ వారం3న మధనతూర్తి 9 గంటల నుండి 12 గంటల వరకు, మునిగలవీడు 1 గంట నుండి 3 గంటల వరకు,అదే రోజు 4 గంటల నుండి 5 గంటల వరకు 4న బుధ వారం యెర్రబెల్లిగూడెం 9 గంటల నుండి 1 గంట వరకు కాచికాల్ 2 గంటల నుండి 5 గంటల వరకు,గురు వారం 5 వ తేదీన చిన్ననాగారం 9 గంటల నుండి 1 గంట వరకు,నైనాల 2 గంటల నుండి 5 గంటల వరకు,శుక్ర వారం 6వ తేదీన జామ తండా 9 గంటల నుండి 1 వరకు ,అదే రోజు పార్వతమ్మ గూడెం 2 గంటల నుండి 5 గంటల వరకు,9వ తేది సోమవారం రాజులకొత్తపల్లి 9 గంటల నుండి 1 వరకు ,అదే రోజు 2 గంటల నుండి 5 గంటల వరకు ఋణ మాఫీ కాని రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కల్వకుంట్ల కవితకు స్వాగతం పలికిన జడ్చర్ల బిఆర్ఎస్ శ్రేణులు

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,ఆగస్టు28:** ఈడి సిబిఐ అక్రమ కేసుల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి హైదరాబాదుకు బుధవారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోవడం జరిగింది ఈ సందర్భంగా జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు పూలు చల్లి ఘనంగా స్వాగతం పలికారు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరిశ్ రావు, కేటిఆర్ ఉన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, మాజీ మూడ డైరెక్టర్ ఇంతియాజ్ ఖాన్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, పాండు,శివ, తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తొలి అక్షరం/చెన్నారవుపేట,ఆగస్టు28:** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల-2024 కార్యక్రమం తెలం గాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కి షన్ రెడ్డి సూచనల మేర కు చెన్నా రావుపేట మండలం లోని బీజే పీ కార్యాలయంలో నర్సంపేట నియోజక వర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్ వడ్డెపల్లి నరసింహా రాములు ఆధ్వ ర్యంలో నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులు గా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి,బాకం హరి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వగురువుగా భారత్ గా మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావా లన్నా భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం. అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చే బిజెపికి మరింత బలాన్ని ఇచ్చేందుకు మరియు యువతకు రాజకీయాలలో ప్రాధాన్యత కల్పిం చడం అది ఒక భారతీయ జనతా పార్టీ తోనేసాధ్యం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు-2024కార్యక్రమాన్నీ ప్రారంభించడం.జరిగిందన్నారు.సభ్యత్వంనమోదుకోసం880000 2024 నంబర్ కి కాల్ చేస్తే వచ్చేలింక్ ద్వారా నమోదు చేసుకో వచ్చుతెలియజేశారు.ఈ కార్యక్ర మం ద్వారా సభ్యత్వ నమోదు ప్రక్రియ విధానాన్ని తెలుసుకొని, ప్రతి బూత్ స్థాయి కార్యకర్తకు ఈ నమోదు ప్రక్రియను తెలియజేసేందుకు కార్యక్రమా న్ని నిర్వహించడం జరిగింది అని అన్నా రు.సబ్ కా సాత్,సబ్ కా వికాస్,సబ్కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో భారతదే శాన్ని అగ్రగామి గా నిలబెడుతు న్న ప్రధాని మోదీ వికసిత భారత్ లో భాగం అయ్యేందుకు ఇది చక్కటి అవ కాశం అని గుర్తుం చుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షు లు రేసు శ్రీనివాస్,చెన్నారావుపేట మండ ల.అధ్యక్షులు శేఖర్, దుంకదువ రంజిత్, వనపర్తి మల్లయ్య,ఎర్ర రాజు మండల నాయకులు,వరంగల్ జిల్లా బిజెపి కార్య దర్శి గుడిపూడి రాధాకృష్ణ, వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, జూలూరి మనీష్ గౌడ్ మరియుజిల్లా పదాధికారులు, జిల్లా నాయకులు,మండలనాయకులు,సీనియర్ కార్యకర్తలు వివిధ మోర్చా నాయకులు అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

---

# బాధిత కుటుంబానికి కేటీఆర్ 5 లక్షల ఆర్థిక సహాయం అందజేత

**- బాధిత కుటుంబానికి అందజేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు28:** మండల కేంద్రంలోని ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురై తల్లిదండ్రు లను కోల్పోయిన బాధిత కుటుం బానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవర్కిం గ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుం ట్ల తారక రామారావు అండగా ని లిచారు.జూలై 11వ తేదీన అర్ధరా త్రి మండలంలోని 16 చింతల తండా గ్రామానికి చెందిన బానోతు శ్రీనివాస్,సుగుణ దంపతులను మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన మేకల నాగరాజు (బన్ని) ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న ప్రేమోన్మాది హత్య చేశాడు.అలాగే దీపిక, మదన్ లాల్ అనే అక్క, తమ్ముడి పై దాడి చేయగా ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రేమోన్మాది దాడిలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.దీంతో విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా బాధి త కుటుంబాన్ని అక్కున చేర్చుకొని అండగా నిలిచి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి అన్ని విధాల వైద్య సేవలు అందించారు. అనంతరం తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న అక్క, తమ్ముడు దీపిక, మదన్ లాల్ లను వెంట తీసుకొని హైదరాబాద్ లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వద్దకు తీసుకు వెళ్లారు. జరిగిన సంఘటన గురించి వివరించారు. దీంతో ఆయన బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు అందజేస్తానని అలాగే ఇద్దరి చదువులకు భరోసా కల్పిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం కేటీఆర్ బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ద్వారా పంపించారు. ఆయన బుధవారం బాధిత కుటుంబానికి రూ.5 లక్షలను అందజేశారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తండావాసులు గిరిజన కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ,ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, చెన్నారావుపేట మాజీ జడ్పిటిసి బానోతు పత్తి నాయక్,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మ ద్ రఫీ,నల్లబెల్లి మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి,16 చింతల తండా గ్రామ మాజీ సర్పంచ్ బానోతు శారద గణేష్,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్ మూడు రమేష్,బానోతు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు

---

# అంబేడ్కర్ వర్సిటీలో అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య

**- డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు28:** డా. బీఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ(యూజీ) బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో, పీజీ ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఎస్ఐఎస్సీ, ఎంఎల్ఎస్సీ తదితర డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31వ తేదీలోగా ఆసక్తిగల అభ్యర్థులు ప్రవేశాలు పొందాలని హైదరాబాద్ లోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటి దృశ్య శ్రవణ మాధ్యమం పరిశోధన, అభివృద్ధి కేంద్ర డైరెక్టర్, డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య శ్రీనివాస్ వడ్డాణం, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ , ఎస్అర్ అండ్ బిజిఎన్ అర్. కళాశాల, ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ డా, వీరన్న, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటి రసాయన శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావు లు తెలిపారు. బుధవారం స్థానిక ఎస్.ఆర్. అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలోని అంబేడ్కర్ యూనివర్సిటీ ఖమ్మం ప్రాంతీయ అధ్యయన కేంద్రాన్ని డైరెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రీజినల్ కోఆర్డినేటర్ డా. వీరన్నతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఓపెన్ యూనివర్సిటీ డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య వడ్డాణం శ్రీనివాసరావు మాట్లాడుతూ, రెగ్యులర్ డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులు చేయలేని విద్యార్థులకు, గృహిణులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారులకు, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనుకొనే వారందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 44 సంవత్సరాలుగా అందుబాటులో వుంటు నాణ్యమైన విద్య ను అందిస్తున్నదని తెలిపారు. యూనివర్సిటీ నాక్ - ఎ గ్రేడ్ ని సాధించిందని ఆయన అన్నారు. డిగ్రీ కోర్సులు సెమిస్టర్ సిస్టంలోను, పీజీ కోర్సులు ఇయర్వైజ్ స్కీంలో నిర్వహిస్తున్నామన్నారు. కాంటాక్ట్ తరగతులతో పాటు స్టడీ మెటీరియల్ ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ వృత్తుల్లో పనిచేస్తూ ఓపెన్ వర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తిచేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని స్టడీ సెంటర్లలో ప్రవేశాలు పొందేందుకుగాను విద్యార్హతలు, ఫీజులు, కోర్సుల వివరాలను ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. www.braouonline.in, www.braou.ac.inలో వివరాలు పొందవచ్చని ఆయన అన్నారు. ద్వితీయ, తృతీయ సంవ త్సర విద్యార్థులు ఈనెల 31వ తేదీలోపు ట్యూషన్ ఫీజు చెల్లిం చాలని యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వ రరావు తెలిపారు. పూర్తి సమాచారం, సందేహాల నివృత్తి కోసం సమీపంలోని అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలని ఆయన అన్నా రు. డిగ్రీ, పీజీ పూర్వవిద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో సకాలంలో ఫీజులు చెల్లించలేకపోయిన వారు 2015-16 నుంచి 2023-24 వరకు అడ్మిషన్లు పొంది ఉంటే వారు కూడా ఫీజులు చెల్లించేందుకు 31 వరకు గడువు ఉందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించిన డిఎస్పీ సురేష్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు28:**తొర్రూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మత పెద్దలు,నాయకులతో పీస్ కమిటీ మీటింగ్ నీ బుధవారం తొర్రూర్ డివిజన్ డిఎస్పీ సురేష్ నిర్వహించారు.ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొనిరాబోయే గణేష్ ఉత్సవాలు మిలాద్-ఉన్-నబీ పండగల దృశ్య మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు తొర్రూర్ సర్కిల్ లోని తొర్రూర్, దంతాలపల్లి, నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు,మతపెద్దలు, నాయకులతో తొర్రూర్ డిఎస్పీ సురేష్ శాంతి సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.డిఎస్పీ సురేష్ మాట్లాడుతూ....గణేష్ ఉత్సవాలకు మిలాద్-ఉన్-నబీ పండుగలకు సంబంధించి పలు సూచనలు చేయడమైనది.రాబోయే అన్ని పండుగలు ప్రజలు శాంతి యుతంగా జరుపుకోవాలని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని,తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ సీఐ జగదీష్,తొర్రూర్ ఎస్సై 1 ఉపేందర్,తొర్రూర్ ఎస్సై 2 రాంజీ నాయక్, నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు,దంతాలపల్లి ఎస్సై రాజు, నర్సింహులపేట ఎస్సై సురేష్, మతపెద్దలు పాల్గొన్నారు.



# రుణమాఫీకి సంబంధించి కుటుంబాల నిర్ధారణకు

**- గ్రామాల వారీగా షెడ్యూలు**

**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు28:** రుణమాఫీ కి సంబంధించి రేషన్ కార్డు లేని రైతు కుటుంబాల నిర్ధారణకు గ్రామాల వారీగా షెడ్యూలు ఇవ్వడం జరిగింది.పై షెడ్యూల్ను అనుసరించి రేషన్ కార్డు లేని రైతులు రుణమాఫీ కొరకు వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల ప్రతులు మరియు ధ్రువీకరణ పత్రాలతో వారి గ్రామ పంచాయతీల వద్ద అందుబాటులో ఉండాలని తెలియజేయడం జరుగుతుంది.

# భోజన నాణ్యతను తనిఖీ చేసి నివేదికను సమర్పించాలి

**- అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు28:** జిల్లాలో చేపడుతున్న బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని, విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేయాలని, పాఠశాలలో వసతులు, భోజన నాణ్యతను తనిఖీ చేసి, నివేదికను సమర్పించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన చేసి, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థులతో వసతులు, మెనూ ప్రకారం భోజనం పెడుతుంది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలు అందిస్తున్నట్లు, ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నట్లు ఆయన అన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలలకు పిల్లలను పంపి, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

# ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న సిబ్బందికి 13 క్రీడాంశాలలో పోటీలు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఆగస్టు28:** సర్దార్ పటేల్ స్టేడియం, ఖమ్మం నందు రాష్ట్ర క్రీడల శాఖ ఆదేశాలమేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆద్వర్యంలో ఈ నెల 29, గురువారం హాకీ లెజెండ్ "మేజర్ ధ్యాన్ చంద్" జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని " నేషనల్ స్పోర్ట్స్ డే " సందర్భంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల యందు పనిచేస్తున్న సిబ్బందికి 13 క్రీడాంశాలలో పురుషులు, మహిళలకు పోటీలు నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమాన్ని శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా యువజన, క్రీడల అధికారి, తుంబూరు సునీల్ రెడ్డి, తెలంగాణ గెజిటెడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి వేలాద్రి, టీఎన్జిఓస్ అడ్ హాక్ కమిటి వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, నాల్గో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు బిక్కు, కోచ్ లు యం.డి. గౌస్, యం.డి. అక్బర్ అలీ, యం.డి. మతిన్, పరిపూర్ణ చారి, సురేష్, సాంబ మూర్తి, హరీష్, కైలాష్, జైనబ్ తస్లిం, చంద్రకాంత్, నగేష్, జిల్లా యువజన క్రీడల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ క్రీడా పోటీలకు వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళలు, పురుషులు, 500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. గురువారం " నేషనల్ స్పోర్ట్స్ డే " సందర్భంగా బుధ, గురువారాల్లో జరుగు క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుంది.






# భారత హాకీ కొత్త గోల్ కీపర్‌గా బహదూర్ పాఠక్

ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం 18 మంది సభ్యులతో కూడిన భారత పురుషుల హాకీ జట్టును హాకీ ఇండియా బుధవారం ప్రకటించింది. శ్రీజేష్ రిటైర్మెంట్ తర్వాత, క్రిషన్ బహదూర్ పాఠక్ ను ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీకి ప్రధాన గోల్ కీపర్‌గా నియమించారు. హర్మన్‌ప్రీత్ సింగ్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తారు. ఈ టోర్నీలో ఆసియాలోని టాప్ హాకీ ఆడే దేశాలు భారత్, కొరియా, మలేషియా, పాకిస్థాన్, జపాన్, ఆతిథ్య చైనాలు తలపడనున్నాయి.ఇక ప్రకటించిన భారత పురుషుల హాకీ జట్టు చూస్తే.. గోల్ కీపర్లు: క్రిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరా.డిఫెండర్లు: హర్మన్‌ప్రీత్ సింగ్ , జర్మన్‌ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, జుగ్రాజ్ సింగ్, సంజయ్ మరియు సుమిత్.మిడ్‌ఫీల్డర్లు : రాజ్‌కుమార్ పాల్, నీలకంఠ శర్మ, వివేక్ సాగర్ ప్రసాద్, మన్‌ప్రీత్ సింగ్ మరియు మహ్మద్ రహీల్.ఫార్వర్డ్: అభిషేక్, సుఖ్జిత్ సింగ్, అరిజిత్ సింగ్ హుండాల్, గుర్జోత్ సింగ్ ఎయిర్ ఉత్తమ్ సింగ్ (జూనియర్ జట్టు కెప్టెన్) ప్యారిస్ ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించిన తర్వాత టీంకి శ్రీజేష్ హాకీకి వీడ్కోలు పలికాడు. ప్యారిస్ ఒలింపిక్స్‌లో పాఠక్ స్టాండ్ బై గోల్ కీపర్ గా ఉన్నాడు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**- తొర్రూర్ సహాయక కార్మిక అధికారి(అసిస్టెన్స్ లేబర్ ఆఫీసర్) బి.రవి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు28:** తొర్రూర్ డివిజన్ నూతన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా జూలై 24న,2024 బి.రవి బాధ్యతలు చేపట్టారు. తను బాధ్యతలు చేపట్టిన నుండి ఇప్పటివరకు తన మార్కును చూపిస్తూ ముందుకు వెళ్తున్నారు. లబ్ధిదారులు మధ్యవర్తులను నమ్మి మోసపోవడం వల్ల లబ్ధిదారులు నష్టపోతున్నారని విషయంపై అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి.రవి దృష్టికి రావడం వల్ల ఆయన ఈ దళారుల మోసాలను అరికట్టడం కోసం లబ్ధిదారులు నేరుగా లేబర్ ఆఫీస్ కి రావాలని కోరుతున్నారు.దీనిపై అనేక అవగాహన సందేశాలను లబ్ధిదారులకు తెలియజేయడం కోసం ఆయన తొలి అక్షరం తో ముఖాముఖిలో పంచుకున్నారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ...లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దనీ ఆయన సూచించారు. తొర్రూరు డివిజన్ లోని 8 మండలాల్లోనిలేబర్ కార్డులు ఉన్న లబ్ధిదారులు ఎటువంటి సమాచారనికైన నేరుగా ఆఫీస్ కి వచ్చి తెలుసుకోవాలి కోరారు. అదేవిధంగా అర్హులైన కార్మికులు మీసేవ సెంటర్ ల ద్వారా క్లెయిమ్ ఆన్లైన్ లో చేసుకోవాలని దరఖాస్తు దారులకు తెలిపారు.మీసేవ ద్వారా దరఖాస్తులకు 38 రూపాయలు మాత్రమే చెల్లించాలని అన్నారు. అదనపు రుసుము వసూలు చేసే మీ సేవ సెంటర్ లపై జాయింట్ కలెక్టర్ కి పిర్యాదు చేయొచ్చని తెలిపారు. లేబర్ కార్డు నూతనముగా తీసుకోవాలనుకునే కార్మికులు తప్పని సరిగా భవన నిర్మాణ కార్మికులై ఉన్నవారు మాత్రమే అర్హులన్నారు. అదేవిధంగా యునియన్ ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలని కోరారు.తెలంగాణ బిల్డింగ్,ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి అమలు చేస్తున్న **సంక్షేమ పథకాల వివరాలు:** పథకం పేరు - పథకం వివరాలు పథకం వివరాలు - ప్రయోజనం మొత్తం (రూపాయిలలో) **1. వివాహ బహుమతి:** రిజిస్టర్డ్ భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల ఇద్దరు కుమార్తెలకు పెళ్లికాని మహిళలకు ఆర్థిక సహాయంగా 30వేల రూపాయలు ఈ పథక ద్వారా ఆర్థిక సహాయంగా అందజేయబడుతాయి. **2. ప్రసూతి ప్రయోజనం:** స్త్రీ రిజిస్టర్డ్ బిల్డింగ్,ఇతర నిర్మాణ వర్కర్, రిజిస్టర్డ్ బిల్డింగ్,ఇతర నిర్మాణ కార్మికుడి భార్య మరియు మగ లేదా ఆడ రిజిస్టర్డ్ బిల్డింగ్,ఇతర నిర్మాణ కార్మికుల ఇద్దరు కుమార్తెలకు ప్రసూతి ప్రయోజనం రెండు డెలివరీలకు 30వేల రూపాయలు ఈ పథక ద్వారా ఆర్థిక సహాయంగా అందజేయబడుతాయి. **3.సహజ మరణ ఉపశమనం:** రిజిస్టర్డ్ భవనం నామినీ /డిపెండెంట్లు / చట్టపరమైన వారసుడు,ఇతర నిర్మాణ కార్మికుడు సహజ మరణం విషయంలో ఉపశమనంగా 1 లక్ష 30వేల రూపాయలు అదేవిధంగా ప్రమాదంలో మరణిస్తే 6 లక్షల 30వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేయబడుతాయి. **4. వైకల్యం ఉపశమనం:** రిజిస్టర్డ్ బిల్డింగ్,ఇతర నిర్మాణ కార్మికులకు రిలీఫ్, పని ప్రదేశంలో లేదా మరెక్కడైనా సంభవించే ప్రమాదం కారణంగా మొత్తం శాశ్వత వైకల్యం / పాక్షిక శాశ్వత వైకల్యం (ఉద్యోగుల నష్టపరిహారం చట్టం ప్రకారం విధానం ప్రకారం వైకల్యం పరిధి నిర్ణయించబడుతుంది)(ఎ) పూర్తి శాశ్వత వైకల్యం - 4 లక్షల ఆర్థిక సహాయం అందజేయబడుతాయి.(బి) పాక్షిక శాశ్వత వైకల్యం - 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయబడుతాయి.

# అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన డేవిడ్ మలన్




ఇంగ్లండ్ క్రికెట్ జట్టు స్టార్ బ్యాట్స్‌మెన్ డేవిడ్ మలన్ 37 ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపోతే ఇంగ్లాండ్ టీం తరుపున జోస్ బట్లర్ కాకుండా, అన్ని ఫార్మాట్లలో సెంచరీ చేసిన ఏకైక ఇంగ్లండ్ ఆటగాడు మలన్. 2023లో జరిగిన వన్డే ప్రపంచకప్ తర్వాత మలన్ ఇంగ్లండ్ జట్టుకు దూరమయ్యాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో కూడా అతను జట్టులో స్థానం సంపాదించలేకపోయాడు. ఈ కారణంగానే రిటైర్మెంట్ తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. మలన్ ఇంగ్లండ్ తరఫున 22 టెస్టులు, 30 వన్డేలు, 62 టీ20లు ఆడాడు. అతను టి20 క్రికెట్ లో నంబర్ 1 బ్యాట్స్‌మెన్ గా కూడా నిలిచాడు. టెస్టుల్లో ఈ ఇంగ్లండ్ ఆటగాడు 27.53 సగటుతో 1,074 పరుగులు చేశాడు. వన్డేల్లో 55.76 సగటుతో 1,450 పరుగులు చేశాడు. టి20లో 36.38 సగటుతో 1,892 పరుగులు చేశాడు. అలాగే మలన్ టెస్ట్, టి20 లలో ఒక్కొక్క సెంచరీ సాధించగా.. వన్డే లలో 6 సెంచరీలు సాధించాడు.

# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి

**- విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించిన వామపక్ష పార్టీల నాయకులు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు28:** బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు.తొర్రూరు మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం దగ్గర బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హెూమ బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగయ్యలు మాట్లాడుతూ,2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన అమరవీరులు కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి రామకృష్ణ బాలస్వామి ల స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని వారు అన్నారు.ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం. ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టి.తో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు.రాష్ట్రంలో అధికారంలోకి ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధి బృందం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన చేసిందని, ఈ పర్యటనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో తెలంగాణ అభివృద్ధి కోసం చర్చలు జరిపామని వారు ప్రకటించారని, అయితే వారు ప్రపంచ బ్యాంకుతో ఏం చర్చలు జరిపారు? ప్రపంచ బ్యాంకు ఏం సలహాలు ఇచ్చిందో తెలంగాణ ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచ బ్యాంకు సాధారణంగా ప్రజలకు ఉచితంగా ఏమీ ఇవ్వవద్దని, పన్నులు విధించండని, సబ్సిడీలు ఎత్తివేయండని సూచనలు చేస్తుందని, అలాంటి సూచనలు ఏమైనా ముఖ్యమంత్రి తీసుకున్నారా? అన్న విషయం తెలియజేయాలన్నారు. 24 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలగ్గి పేద, మధ్యతరగతి ప్రజలపై బారాలు వేస్తే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు.సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్,మండల సహాయ కార్యదర్శి కిరణ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు,సిపిఎం మండల నాయకులు కొత్త వెంకటరెడ్డి,దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, గణపురం లక్ష్మణ్,యాకూబ్,ఉడుగుల వేణు,వెంకన్న, మల్లయ్య,సాంబయ్య,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థికి సహాయం చేసిన పంత్.. గంటలోపే రిటర్న్!

తన కాలేజీ ఫీజు కట్టడానికి ఎంతో కష్టపడుతున్నానని సాయం చేయాలంటూ ఓ విద్యార్థి భారత క్రికెటర్ రిషభ్ పంత్‌ని ట్యాగ్ చేస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టాడు. దీనికి పంత్ స్పందించిన తీరు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అయితే, ఆ విద్యార్థి పంత్ ఇచ్చిన డబ్బును తిరిగి చెల్లిస్తానని ప్రకటించడం కొసమెరుపు. కార్తికేయ మౌర్య అనే విద్యార్థి తన ఎక్స్ ఖాతాలో కెట్టో లింక్‌ను షేర్ చేసి పంత్ సాయం కోరాడు. "హలో.. నేను కార్తికేయ మౌర్య. చండీగఢ్ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ చదువుతున్నా. నా కుటుంబంపై ఆధారపడకుండా ఎస్ఈవో స్పెషలిస్ట్‌గా పార్ట్‌టైం ఉద్యోగం చేస్తూ చదువు కొనసాగిస్తున్నా. గత కొన్ని నెలలుగా స్థిరమైన ఉపాధి లేక నా చదువు మధ్యలోనే ఆగిపోయింది. మీ సాయం నా జీవితాన్ని మార్చగలదు" అంటూ అతడు పెట్టిన పోస్ట్‌కు పంత్ స్పందించాడు. ఆ విద్యార్థికి సాయం చేశాడు. 'మీ కలలను నేరవేర్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉండండి. దేవుడు మంచి ప్రణాళికలు సిద్ధం చేసే ఉంటాడు' అంటూ పంత్ రీపోస్ట్ చేశాడు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో పలువురు నెటిజన్లు ఆ విద్యార్థిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జాతీయ స్థాయి ఆటగాడిని మోసం చేయడానికి సిగ్గు లేదా?' అంటూ అతడిపై కొందరు ట్రోల్ చేశారు. దీనికి స్పందించిన సదరు విద్యార్థి.. 'ఇంత ద్వేషాన్ని భరించలేను. కెట్టోలో రిఫండ్ చేసే అవకాశం లేదు. వాళ్లకు మెయిల్ చేశాను. అనుమతి రాగానే ఆ డబ్బును తిరిగి ఇచ్చేస్తాను. క్షమించండి!' అని 'ఎక్స్' వేదికగా పోస్టు చేయడం గమనార్హం.



# జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దు

**- ఐదో వార్డ్ కౌన్సిలర్ సునీత జై సింగ్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు28:** జ్వరం వస్తే ఐదో వార్డ్ బంజారా నగర్ ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా,వెంటనే వైద్యులను సంప్రదించాలని ఐదో వార్డ్ కౌన్సిలర్ సునీత జై సింగ్ అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సీజన్ లో వైరల్ ఫీవర్ డెంగ్యూ చికెన్ గున్యా విజృంభిస్తుందని, ఐదో వార్డ్ బంజారా నగర్ వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, కాచి వడబోసిన నీటిని త్రాగాలని చెప్పారు. రెండు రోజులుగా జ్వరం వచ్చే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. బుధవారం ఐదో వార్డ్ బంజారా నగర్ కాలువల యందు బ్లీచింగ్ పౌడర్ మలతిన్ స్ప్రే చేయడం జరిగిందని అన్నారు. కావున ఐదో వార్డ్ బంజారా వాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ అవుతుంది

**తొలి అక్షరం/మొగుళ్లపల్లి :ఆగస్టు 28:** రాష్ట్రంలో అర్హత కలిగిన రైతులందరికీ కచ్చితంగా రుణమాఫీ అవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్రావు అన్నారు. బుధవారం అయన పీపుల్స్ న్యూస్ తో మాట్లాడాతూ...ఏవో కొన్ని సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కావడం వల్ల అందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదన్నారు. రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్,బిజెపి పార్టీలు రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించే పనినే పనిగట్టుకొని చేస్తోందని విమర్శించారు. బూటకపు ప్రచారంతో ప్రభుత్వాన్ని అబాసపాలు చేస్తున్న బీఆర్ఎస్, బిజెపి పార్టీల తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత ప్రభుత్వం 90 శాతం రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్లనే ఈ దుస్థితి నెలకొందన్నారు.



# హిందీ పరిశ్రమలో టాలెంట్‌కు స్థానం లేదు

**- అలాంటి వారిని తీసి పక్కన పెడతారు - నటి కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు**



హిందీ చిత్ర పరిశ్రమలో టాలెంట్‌ను ఎంకరేజ్ చేయరని అంటూ బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. టాలెంట్ ఉన్నవారికి ఇక్కడ ఎలాంటి గుర్తింపు లభించదని ఆరోపించారు. ప్రోత్సహించే వారు కూడా ఉండరన్నారు. నా దృష్టిలో బాలీవుడ్ ఒక నిస్సహాయ ప్రదేశం. ఈ పరిశ్రమకు చెందిన కొంతమంది ప్రముఖ వ్యక్తులు మనకు ఎలాంటి సాయం చేయరు. టాలెంట్‌ని చూసి వారు అసూయ పడతారు. ఎవరైనా టాలెంట్ ఉన్న వ్యక్తులు తమ దృష్టిలో పడితే తప్పకుండా వారి కెరీర్ నాశనం చేయడానికి చూస్తారు. పీఆర్‌లను నియమించి వారిపై దారుణంగా అవాస్తవాలు ప్రచారం చేయిస్తారు. ఇండస్ట్రీ వారిని బహిష్కరించేలా పరిస్థితులు సృష్టిస్తారు‘ అని కంగనా రనౌత్ ఆరోపించారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. తాను అదే విధమైన పరిస్థితులు ఎదుర్కొన్నానని చెప్పారు. తనను బహిష్కరించారని పేర్కొన్నారు. ‘నా వరకూ నేను మంచి వ్యక్తిని. నా చుట్టూ ఉన్న వారితో మర్యాద పూర్వకంగా నడుచుకుంటా. ఎన్నికల్లోనూ విజయం సాధించా. ఇండస్ట్రీ నుంచి ఎంతో ప్రేమాభిమానం పొందా. దీనిని బట్టి చూస్తే నాతో కొంతమందికి మాత్రమే సమస్య ఉంది. ఆ సమస్య నాలో ఉందా? లేదా వారిలో ఉందా? అనేది వారు కూడా ఒక్కసారి ఆలోచిస్తే మంచిది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రాజకీయ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఎమర్జెన్సీ' ఆమె స్వీయ దర్శకత్వంలో తెరకెక్కింది. సెప్టెంబర్ 6న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆమె తాజాగా పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు. తన కెరీర్, బాలీవుడ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్‌లో తనపై కుట్ర జరిగిందని చెప్పారు. తన సినిమాల్లో యాక్ట్ చేయొద్దని చాలా మందికి చెప్పారని ఆరోపించారు.

# ఇండియాలోనే బిగ్గెస్ట్ సూపర్ స్టార్



**- ప్రభాస్‌పై విక్రమ్ ప్రశంసల వర్షం**

ప్రపంచస్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్న స్టార్ హీరో ప్రభాస్ ప్రస్తుతం వరుస విజయాలను అందుకుంటూ రికార్డులు సొంతం చేసుకుంటున్నారు. తాజాగా ప్రభాస్ గురించి కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.'ప్రభాస్ ఇప్పుడు ఇండియాలోనే బిగ్గెస్ట్ సూపర్ స్టార్. అతడిని తెలుగు హీరో అనడం సరికాదు' అని విక్రమ్ అన్నారు. మాళవిక మాట్లాడుతూ.. ప్రభాస్‌తో కలిసి నటించే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. భాషపరంగా సినిమా సరిహద్దులను తొలగించారని ప్రశంసించారు. ఆయన నటించిన సినిమాలపై ప్రేక్షకులు చూపే అభిమానం చూస్తే ఆశ్చర్యమేస్తుందని చెప్పారు. ఈ ఏడాది 'కల్కి 2898 ఏడీ'తో భారీ విజయాన్ని అందుకున్న ప్రభాస్.. ప్రస్తుతం వరుస పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా 'రాజాసాబ్'. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా దీని షూటింగ్ అప్‌డేట్‌పై నిర్మాత క్లారిటీ ఇచ్చారు. 'ప్రభాస్ పాత్ర చిత్రీకరణ పూర్తయింది. సినిమా షూటింగ్ కూడా కంప్లీటైంది' అని ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కెఎన్) రిప్లై ఇచ్చారు. 'ప్రభాస్ పాత్ర పూర్తయితే సినిమా షూటింగ్ అంతా కంప్లీట్ అయినట్లు కాదు కదా!' అని పేర్కొన్నారు. ప్రస్తుతం దీని చిత్రీకరణ శరవేగంగా జరుగుతోందన్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో సిద్ధమవుతోన్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మాళవిక మోహనన్‌తో పాటు నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలుగా కనిపించనున్నారు.

# నిజాలు బయటపెట్టినందుకు వేధింపులు

**- మళయాల నటి మిను వెల్లడి**



మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ సమర్పించిన నివేదికలో పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి. ఇప్పటి వరకు లైంగిక వేధింపుల ఆరోపణలకు సంబంధించి 17 కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా.. గతంలో ఎదురైన చేదు అనుభవాన్ని బయటపెట్టినందుకు తనకు సోషల్ మీడియా వేదికగా బెదిరింపు సందేశాలు వస్తున్నాయని ఓ నటి తెలిపారు. ప్రముఖ నటుడు జయసూర్యతోపాటు ముఖేశ్, మణియన్‌పిళ్ల రాజు, ఇడవేల బాబు వల్ల తాను ఇబ్బందులు ఎదుర్కొన్నా నంటూ నటి మిను మునీర్ ఇటీవల ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే ఈ విషయం బయపెట్టిన దగ్గరి నుంచి తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయని ఆమె తెలిపారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ విషయం మరో చర్చనీయాంశంగా మారింది. 2013లో ఒక ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నప్పుడు ముఖేశ్, మణియన్‌పిళ్ల రాజు, ఇడవేల బాబు, జయసూర్యలు అసభ్య పదజాలంతో తనను దూషించినట్లు మిను ఇటీవల ఆరోపించారు. అన్నింటినీ తట్టుకొని సినిమా కోసం వర్క్ చేయాలని నిర్ణయించుకున్నప్పటికీ వారి వేధింపులు మితిమీరాయని వాపోయారు. ఈ సంఘటన వల్ల తాను మానసికంగా ఎంతో కుంగిపోయానన్నారు. మరోవైపు అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్ష పదవికి ప్రముఖ నటుడు మోహన్‌లాల్ రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులున్న మొత్తం పాలక మండలి పదవుల నుంచి వైదొలిగింది. ఈ మేరకు 'అమ్మ ' సంఘం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. కమిటీలోని కొంతమంది సభ్యులపైనా లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దీంతో నైతిక బాధ్యతగా వీరంతా రాజీనామా చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ధైర్యంగా ముందుకు వచ్చిన మహిళలకు అండగా నిలవండి

**- సినీనటి ఖుష్బూ పిలుపు**

హేమ కమిటీ రిపోర్ట్ ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు సినీ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ. ప్రతి పరిశ్రమలోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయంటూ తాజాగా ఆమె ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ‘మన చిత్ర పరిశ్రమలో మహిళలు ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవడం బాధాకరం. వీటిపై ధైర్యంగా ముందుకు వచ్చిన మహిళలను మెచ్చుకోవాలి. వేధింపులను బయట పెట్టడానికి హేమ కమిటీ రిపోర్ట్ ఎంతో ఉపయోగపడింది. కెరీర్‌లో రాణించాలనుకుంటే వేధింపులు లేదా కమిట్‌మెంట్ ఇవ్వాలని కోరడం లాంటి పరిస్థితులు మహిళలకు అన్ని రంగాల్లోనూ ఎదురవుతున్నాయి. పురుషులకూ ఇలాంటి పరిస్థితులు ఉండొచ్చు. కానీ ఎక్కువగా వేధింపులు ఎదుర్కొనేది స్త్రీలే. ఈ విషయంపై నా కుమార్తెలతోనూ సవివరంగా చర్చించాను. మీరు ఎప్పుడు మాట్లాడారనేది విషయం కాదు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా వచ్చి చెప్పాలి. ఘటన జరిగిన వెంటనే మాట్లాడితే దర్యాప్తునకు సహాయ పడుతుంది. బాధితులకు మన సపోర్ట్ ఎంతో అవసరం. వారి బాధను మనం వినాలి. మానసికంగా వారికి ధైర్యం చెప్పాలి. సమస్య ఎదురైనప్పుడే వారెందుకు మాట్లాడలేదని చాలామంది ప్రశ్నిస్తున్నారు. బయటకు వచ్చి చెప్పే ధైర్యం అందరికీ ఉండదు కదా. తండ్రి వేధింపుల గురించి బయటకు వచ్చి మాట్లాడటానికి ఎందుకు అంత సమయం తీసుకున్నావు? అని చాలామంది గతంలో నన్ను అడిగారు. నిజమే.. నేను ముందే మాట్లాడాల్సింది. ఆ ఘటన కెరీర్ విషయంలో జరిగింది కాదు. నన్ను రక్షించాల్సిన వ్యక్తి నుంచే నేను వేధింపులు ఎదుర్కొన్నా. చాలామంది మహిళలకు కుటుంబం నుంచి సరైన మద్దతు లేదనే విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలి. చిన్న గ్రామాలకు చెందిన ఎంతోమంది అమ్మాయిలు ఎన్నో ఆశలతో ఇక్కడికి వస్తారు. వారి ఆశలను ఆదిలోనే తుంచేస్తున్నారు. పురుషులందరికీ నేను చెప్పేది ఒక్కటే.. బాధిత మహిళలకు అండగా నిలవండి. మహిళలపై జరుగుతున్న ఈ సంఘటనలపై మీరు కూడా స్పందించాలి. మీ ప్రేమ, మద్దతును వారికి అందజేయండి. గుర్తుంచుకోండి, అందరూ కలిసి ఈ గాయాలు మానేలా చేయగలం. ఈ నివేదిక మనందరిలో మార్పు తీసుకురావాలి‘ అని ఖుష్బూ తెలిపారు. ‘తన భార్యాపిల్లల్ని చిత్రహింసలు పెట్టడం, కన్న కూతురిపై లైంగిక వేధింపులకు పాల్పడడాన్ని జన్మహక్కుగా భావించే వ్యక్తి వల్ల నా తల్లి వైవాహిక బంధంలో ఇబ్బందులు పడింది. ఎనిమిదేళ్ల వయసులోనే నేను లైంగిక వేధింపులు ఎదుర్కొన్నా. ఈ విషయాన్ని చెబితే మా అమ్మ నమ్ముతుందో లేదోనని ఎంతో భయపడ్డాను. ఎందుకంటే.. ఏం జరిగినా తన భర్త దేవుడని నమ్మే మనస్తత్వం ఆమెది. 15 ఏళ్ల వయసులో ఆయనకు ఎదురుతిరగడం మొదలుపెట్టాను. నాకు 16 ఏళ్లు రాకముందే ఆయన మమ్మల్ని వదిలివెళ్లి పోయాడు. ఆ సమయంలో మేము ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం‘ అని గతంలో ఖుష్బూ తాను ఎదుర్కొన్న వేధింపుల గురించి తెలియజేశారు.



# స్పెషల్ సాంగ్‌లో శ్రియా శరణ్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ స్టార్ కాంపౌండ్ నుంచి ఇప్పటికే కంగువ విడుదలకు ముస్తాబుతోంది. ఈ సినిమా విడుదల కాకముందే సూర్య 44 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు సూర్య. స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. తొలి షెడ్యూల్‌లో భాగంగా అండమాన్ లోని పోర్ట్ ÷-లబెయిర్‌లో యాక్షన్ సీక్వెన్స్‌తోపాటు సూర్య, పూజాహెగ్డేపై వచ్చే సాంగ్స్‌ను చిత్రీకరించి నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. తాజాగా మరో ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో సీనియర్ హీరోయిన్ శ్రియా శరణ్ స్పెషల్ సాంగ్‌లో మెరువనుంది. ఊటీ షెడ్యూల్‌లో ఈ పాటను చిత్రీకరించనున్నారట మేకర్స్. ప్రస్తుతం సినిమా షూటింగ్ ఇడుక్కి పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ నేపథ్యంలో వస్తోన్న సూర్య 44కు తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా పనిచేస్తున్నాడు. సూర్య హోంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పై తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని మేకర్స్ 2025 పొంగళ్ కానుకగా రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

